క్లుప్తంగా

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్‌ చేయాలి



మాట్లాడుతున్న దుమాల రమానాథ్‌రెడ్డి

సిరిసిల్లటౌన్‌: సమగ్ర శిక్ష అభియాన్‌ ఉద్యోగుల డిమాండ్ల సాధనకోసం ఈనెల 10 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్‌ టీచర్స్‌ ఫెడరేషన్‌ (టీపీటీఎఫ్‌) సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు దుమాల దుమాల రమానాథ్‌ రెడ్డి శనివారం మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారు 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పనికి తగ్గ వేతనం లభించడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, ఉపాధ్యక్షుడు మందాడి శ్రీనివాస్‌ రెడ్డి, రజిని రాణి, జిల్లా కార్యదర్శులు మైలారం తిరుపతి, ఎడ్ల కృష్ణ చైతన్య, చకినాల రామచంద్రం, బుసస రాజేందర్‌ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి

ముస్తాబాద్‌: ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీలతోపాటు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్‌ ఎన్నికల్లో గెలుపొందిన విజయ్‌రెడ్డి, రంజాన్‌ నరేశ్‌, బొప్ప దామోదర్‌ను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువజన శాఖ మరింత పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్‌ అంజన్‌రావు, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, వుచ్చిడి బాల్‌రెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజ




గంభీరావుపేట: మండలకేంద్రంలో శనివారం అయ్యప్పభక్తులు పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ



గంభీరావుపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మండలకేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సుభాష్‌నగర్‌ నుంచి గాంధీ కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో రాచర్ల పార్థసారథి శర్మ, పెద్దూరి పర్శాగౌడ్‌, పెద్దవేని వెంకటి యాదవ్‌, లక్ష్మణ్‌, పత్తి స్వామి, నాగరాజు, శంకర్‌, సత్యనారాయణ, విజేందర్‌రెడ్డి, రమేశ్‌, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాషను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న ఎంఈవో కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట: తెలుగు భాషను కాపాడుకోవాలని మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు. మండలంలోని అక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో కేవీఆర్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాష పరిరక్షణ సమితి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్‌ నిర్వాహకులు రమకుమారి, జ్యోతిరాణి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, కార్యదర్శి మధుసూదన్‌, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు లత, సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో శనివారం పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. సరైనా ధ్రువపత్రాలు లేని 30 వాహనాలకు జరిమానాలు విధించారు. ముగ్గురిపై డ్రంకెన్‌ డ్రైవ్‌ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వేముల లక్ష్మణ్‌ మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం ఖాయమన్నారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్‌రావు, హెడ్‌ కానిస్టేబుల్‌ శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

దుమ్ము లేస్తోంది..



వేములవాడరూరల్‌: వేములవాడ రూరల్‌ మండలంలోని మల్లిపల్లిలో నిర్మిస్తున్న హైలెవల్‌ బ్రిడ్జి నిర్మాణ పనులతో దుమ్ము, ధూళితో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ల పక్కన బ్రిడ్జి నిర్మిస్తుండగా రోజూ వందలాది వాహనాలు వెళ్తుంటాయి. దీంతో దుమ్ము, ధూళి ఇళ్లపైకే వస్తోందని వారు వాపోతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కాంట్రాక్టర్‌ నీరు కూడా పట్టడం లేదు. ఇక్కడే కేజీబీవీ విద్యాలయం ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'షాద్‌నగర్‌ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'



చందుర్తి: ఫిర్యాదు చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్‌: వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్‌నగర్‌ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల వెలమ సంక్షేమ సంఘం డిమాండ్‌ చేసింది. అసోసియేషన్‌ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. పద్మనాయక కల్యాణం మండపం నుంచి సంఘం సభ్యులు ర్యాలీగా పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల రామారావు, జనరల్‌ సెక్రెటరీ గుజ్జునేని వేణుగోపాలరావు, రిటైర్డ్‌ ప్రిన్సిపాల్‌ మేసినేని లక్ష్మణరావు, చెన్నమనేని కమలాకర్‌ రావు, రిటైర్డ్‌ ఎంఈవో రామచంద్ర రావు, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చందుర్తి: వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్‌ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని మండల వెలమ కులస్తులు చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌ చేశారు. ఇక్కడ కేడీసీసీ డైరెక్టర్‌ జలగం కిషన్‌రావు, సర్పంచుల ఫోరం మాజీ కన్వీనర్‌ ఆయిల్నేని కమలాకర్‌రావు, సెస్‌ డైరెక్టర్‌ శ్రీనివాస్‌రావు, వెలమ సంఘం అధ్యక్షుడు ఐల్నేని వేణుగోపాల్‌రావు, మాజీ సర్పంచులు గండ్ర లక్ష్మణ్‌ రావు, బొంత అశోక్‌రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెగ్గర్ల రమేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌

కోనరావుపేట: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ప్రభుత్వ విప్‌, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ అన్నారు. మండలంలోని నిజామాబాద్‌లో మార్కెట్‌ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరై మాట్లాడారు. జిల్లా మార్కెటింగ్‌ మేనేజర్‌ ప్రకాశ్‌ చైర్మన్‌, వైస్‌ చైర్మన్‌, డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ప్రయోజనాల కోసం రూ. 54వేల కోట్లను వెచ్చించామన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్‌ కోసం గత ప్రభుత్వం రూ. 400 కోట్లు కేటాయిస్తే కాంగ్రెస్‌ ప్రభుత్వం రూ. 840 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 153 మందికి ఎల్‌వోసీ ఇప్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ నాగుల సత్యనారాయణ, కిసాన్‌సెల్‌ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్‌ అధ్యక్షుడు షేక్‌ ఫిరోజ్‌ పాషా, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ ఎల్లయ్య, వైస్‌ చైర్మన్‌ తాళ్లపెల్లి ప్రభాకర్‌, డైరెక్టర్లు నాయినిప్రభాకర్‌రెడ్డి, ఉప్పుల రాజేందర్‌, బాశెట్టి నాగరాజు, వెంగళ వెంకన్న, సాసాల మల్లేశం, అప్పాల భూషణం, వాల్యానాయక్‌, అజీమ్‌, గొట్టిపర్తి లత, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల ప్రభాకర్‌, ఏడీఏ రామారావు, నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సిరిసిల్లటౌన్‌: ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత ప్రదర్శన నిర్వహించారు. సిరిసిల్ల అర్బన్‌లోని పెద్దూర్‌, ముష్టిపల్లి, చంద్రంపేటల్లో కళా ప్రదర్శన నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఉచిత విద్యుత్‌, 500 రూపాయలకు సిలిండర్‌, ఆరోగ్య శ్రీ పెంపు, రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు తదితర పథకాలపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్‌ ఎడమల శ్రీధర్‌ రెడ్డి, కళాకారులు పాత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్‌, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్శరాములు, వంతడుపుల గణేష్‌, పూడూరు సంజీవ్‌, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌ స్టేషన్ల జాబితా విడుదల



తంగళ్లపల్లి: జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

తంగళ్లపల్లి: త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డ్రాఫ్ట్‌ పోలింగ్‌ స్టేషన్ల లిస్టును శనివారం ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్‌ పోలింగ్‌ స్టేషన్‌ లిస్టును ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నోటీస్‌ బోర్డుపై ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో అఫ్జల్‌ మీర్జా బేగ్‌, సూపరింటెండెంట్‌ రమేశ్‌, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల నోటీస్‌ బోర్డులపై 2024 పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం డ్రాఫ్ట్‌ పోలింగ్‌ స్టేషన్ల వివరాలను శనివారం పొందుపర్చారు. మండల పరిషత్‌, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని పోలింగ్‌ స్టేషన్లు 226లను ప్రచురించినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. ఎంపీవో జోగం రాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని గ్రామాల్లో ముసాయిదా పోలింగ్‌ కేంద్రాల జాబితా విడుదల చేసినట్లు తహసీల్దార్‌ మారుతి రెడ్డి తెలిపారు. మండల పరిధిలో మొత్తం పోలింగ్‌ కేంద్రాల సంఖ్య 132, మొత్తం ఓటర్ల సంఖ్య 11863 ఉన్నట్లు చెప్పారు. ఈనెల 12 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులతో మండల పరిషత్‌ కార్యలయంలో ఈనెల 12 సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి అధికారి అబ్దుల్‌ వాజిత్‌, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **బీఆర్‌ఎస్వీ నేతల అరెస్టు**

ముస్తాబాద్‌: ముస్తాబాద్‌లో గురుకులాల సందర్శనకు వెళ్లిన బీఆర్‌ఎస్వీ నాయకులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్న వారి గొంతుకలను ప్రభుత్వం అణచివేస్తోందన్నారు. బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు నవాజ్‌, నాయకులు ప్రశాంత్‌, శ్రీకాంత్‌, శేఖర్‌ తదితరులున్నారు.

● **విద్యుత్‌ సరఫరాలో అంతరాయం**

తంగళ్లపల్లి: పెద్దూరులోని 132 కేవీ సబ్‌ స్టేషన్‌ మరమ్మతుల కారణంగా ఆదివారం మండలంలోని తంగళ్లపల్లి, మండెపల్లి, తాడూర్‌, గోపాలరావుపల్లి, పద్మనగర్‌, బద్దెనపల్లి, సారంపల్లి, లక్ష్మీపూర్‌, అంకుషాపూర్‌, పాపయ్యపల్లి, టెక్స్‌టైల్‌ పార్కు గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్‌ ఏఈ ప్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. సెస్‌ వినియోగదారులు సహకరించాలని కోరారు.

● **గిద్దె చెరువు ప్రాంతానికి వారసంత**

ఎల్లారెడ్డిపేట:మండలకేంద్రంలోని మొదటి బైపాస్‌ రోడ్డులో ప్రతివారం నిర్వహిస్తున్న వారసంతను గిద్దె చెరువు ప్రాంతానికి మార్చుతామని ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. »ఇరుకు రోడ్లవెంట వారసంత« అనే శీర్షికతో శనివారం 'సాక్షి'దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వారసంతలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రెండో బైపాస్‌ రోడ్డుకు సంతరోజు వాహనాలను మళ్లిస్తామన్నారు. సంత నిర్వహణ కోసం గిద్దె చెరువు వద్ద స్థలం ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎంపీడీవో పేర్కొన్నారు.

● **మల్లాపూర్‌లో దేశగురువు సంచారం**

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్‌లో దేశగురువు పేరిట ఓ బృందం సంచరించడంతో ప్రజలు భయాందోళన గురై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఆయనను ఊరి నుంచి నుంచి పంపించారు. వివరాల్లోకి వెళ్తే ఏపీలోని అనంతపూర్‌ జిల్లా నుంచి ఓ వ్యక్తి దేశ గురువు పేరుతో రెండ్రోజుల క్రితం మల్లాపూర్‌కు వచ్చాడు. మొదట ఆలయాల చుట్టూ గుర్రంపై తిరిగేవాడని గ్రామస్తులు తెలిపారు. గుర్రంపై ఆయన డప్పు చప్పుళ్ల మధ్య వీధుల్లో ఊరేగేవాడు. కొందరికి తాయత్తులు కడతానని, వాస్తు చూస్తానని, పూజలు చేస్తానని డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలియడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గ్రామానికి చేరుకున్న పోలీసులు దేశగురువు బృందాన్ని గ్రామంనుంచి పంపించారు.

● **విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి**

ముస్తాబాద్‌: మండలంలోని చీకోడులో విద్యుదాఘాతంతో శనివారం రెండు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. చీకోడుకు చెందిన బొమ్మెన దేవయ్య తన గొర్రెల మందతో గ్రామ శివారులోకి వెళ్లాడు. విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ వద్ద రెండు గొర్రెలు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. దేవయ్యను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి

సిరిసిల్లటౌన్‌: రాష్ట్రంలోని వీఆర్‌ఏల వారసులకు జీవో 81 ప్రకారం విద్యార్హతల ఆధారంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని బీఆర్‌ఏ జేఏసీ జిల్లా బాధ్యులు కోరెం రమేశ్‌ ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 3,797 మంది వీఆర్‌ఏల వారసులకు తక్షణమే ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. నాయకులు పిట్ల రవి, అనీల్‌స్వామి, మహేష్‌, హరీష్‌, ఆగయ్య, శ్రీనివాస్‌, జమీల్‌, పురుషోత్తం, అన్ని మండలాల వీఆర్‌ఏల వారసులు పాల్గొన్నారు.

'ఆది' కి మంత్రి వర్గంలో చోటివ్వాలి..

ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌కు మంత్రి వర్గ విస్తరణలో చోటివ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు కోరారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు బిల్లా వెంకట్రాములు, జిల్లా అధికార ప్రతినిధి కొరట్ల రమేశ్‌ , వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చారి, జిల్లా కార్యదర్శి మల్లేశం, ముస్తాబాద్‌ మండల అధ్యక్షుడు బైతి నవీన్‌, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు బాలయ్య, గంభీరావుపేట మండల అధ్యక్షులు, కాల్వ ప్రసాద్‌ పాల్గొన్నారు.

వంశీకి కామధేను పురస్కారం



సిరిసిల్లటౌన్‌: సిరిసిల్లకు చెందిన జర్నలిస్ట్‌ పొడిచేటి వంశీకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. పాత్రికేయ రంగంలో 15 ఏళ్లుగా చేస్తున్న కృషికి గుర్తింపుగా విశ్వ గురు వరల్డ్‌ రికార్డ్స్‌ కామధేను పురస్కారం-2024 వరించింది. హైదరాబాద్‌లో ఈనెల 8న నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ ఎస్‌.నంద చేతులమీదుగా అవార్డు అందజేయనున్నారు

సన్మానం

సిరిసిల్లటౌన్‌: ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ను సిరిసిల్ల కుటీర పవర్‌లూమ్‌ వస్త్ర ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ప్రభుత్వం నూలు డిపోను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తంచేశారు. సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ప్రతినిధులు గౌడవాసు, కొండ ప్రతాప్‌ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



నారాయణపూర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఏఎంసీ చైర్మన్‌ సాబేరా బేగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయాలని సూచించారు. గ్రామాల్లో మిగిలిన కులసంఘ భవనాల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, గౌస్‌, జాఫర్‌, మహేందర్‌, నిమ్మ నారాయణరెడ్డి, నల్ల పర్శరాములు, మల్లారెడ్డి, పంతంగి మల్లయ్య, బత్తుల బాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి



పాఠశాల గదిలో పడేసిన వ్యర్థాలు

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ప్రాథమిక పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలో మద్యంతాగి వ్యర్థాలన్నీ పాఠశాలలో చిందరవందరగా పడేశారు. ప్రహరీ లేకపోవడంతో పక్కనే ఉన్న గంగిరెద్దులవారి కుక్కలు పాఠశాలలోనే మూత్రవిసర్జన చేయడంతో దుర్గంధపూరితంగా తయారవుతోంది. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విన్నవించారు.

రెసీమిల్లు సీజ్‌

చందుర్తి: చందుర్తి మండలం ఎన్గల్‌ శివారులోని ఎస్సార్‌ ఇండస్ట్రీస్‌ రైస్‌మిల్లును జిల్లా సివిల్‌ సప్లయ్‌ అధికారిణి వసంతలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సీజ్‌చేశారు. పోలీసులు, సివిల్‌సప్లయ్‌ అధికారులు తెలిపిన వివరాలు. కరీంనగర్‌ జిల్లా హుజూరాబాద్‌ మండలం సిరసపల్లి నుంచి పీడీఎస్‌ బియ్యం తెస్తున్న రెండు వాహనాలను జిల్లా టాస్క్‌ఫోర్స్‌ సీఐ సదన్‌కుమార్‌, ఎస్సై సుధాకర్‌ వేములవాడ అర్బన్‌ మండలం సంకెపల్లిలో పట్టుకున్నారు. 70 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడంతోపాటు నలుగురిని అరెస్ట్‌ చేశారు. పట్టుబడ్డ వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో చందుర్తి మండలం ఎన్గల్‌ రైస్‌మిల్లులో తనిఖీ చేసి సీజ్‌ చేశారు. పట్టుకున్న బియ్యాన్ని ల్యాబ్‌కు పంపించామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సివిల్‌ సప్లయ్‌ అధికారిణి వసంతలక్ష్మి తెలిపారు.



కోనరావుపేట: మండలంలోని సుద్దాల నుంచి కనగర్తికి వెళ్లే దారిలో పలుచోట్ల తారు రోడ్డును అడ్డంగా తవ్వి వదిలేశారు. దీంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును తవ్వినవారిపై చర్యలు తీసుకొని మరమ్మతు చేయించాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అంజయ్య, పంచాయతీరాజ్‌ ఏఈ, సెల్‌ నెం. 9848518443

వాట్సాప్‌ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 9440243048, 9705346626

కాంగ్రెస్‌ నేతల వ్యాఖ్యలు శోచనీయం



సిరిసిల్ల టౌన్‌ : మాట్లాడుతున్న మనోజ్‌కుమార్‌

సిరిసిల్లటౌన్‌: కాంగ్రెస్‌ నేతలు తమ పార్టీ నాయకులపై వ్యాఖ్యలు శోచనీయమని బీఆర్‌ఎస్‌ యూత్‌ వింగ్‌ పట్టణ అధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్‌ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులను నిలదీయడం ప్రజాస్వామ్యంలో భాగమేనన్నారు. కేసీఆర్‌, కేటీఆర్‌, స్థానిక నేతలపై ఇష్టానుసారంగా మాట్లాడకుండా మర్యాదగా ప్రవర్తించాలన్నారు. కార్యక్రమంలో వరుణ్‌, యాదగిరి, సిరిగిరి మురళి, పాటి రాజు, కంచర్ల రవి గౌడ్‌, మునీర్‌, షేక్‌ సికిందర్‌, ఇమ్రాన్‌, మధు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌: ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, కాంగ్రెస్‌ నాయకులు అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని బీఆర్‌ఎస్‌ ముస్తాబాద్‌ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడి అన్నారు. బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై కాంగ్రెస్‌ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ, అరెస్టులు చేస్తున్నారన్నారు. కేటీఆర్‌ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్‌, యూత్‌ అధ్యక్షుడు స్వామి, భరత్‌, ముక్క మల్లయ్య, కోడె శ్రీను, మల్లారెడ్డి, జహంగీర్‌, నవాజ్‌, శేఖర్‌, దిలిప్‌ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం



ముస్తాబాద్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు, నాయకులు



బోయినపల్లి: కొదురుపాకలో సీఎం కప్‌ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

ముస్తాబాద్‌: క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సీఎం కప్‌ గ్రామస్థాయి పోటీలను శనివారం ప్రారంభించారు. అథ్లెటిక్స్‌, కబడ్డీ, వాలీబాల్‌ పోటీలు నిర్వహించారు. ప్రతిభచూపిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఈనెల 11,12న మండలస్థాయి పోటీలు ఉంటాయని ఎంపీడీవో బీరయ్య తెలిపారు. నాయకులు గజ్జెల రాజు, గుండెల్లి శ్రీనివాస్‌, భాను, బాల్‌రెడ్డి, కార్యదర్శి రమేశ్‌, పీఈటీలు రాజశేఖర్‌, తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్‌ క్రీడాపోటీలను వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఎంపీడీవో కే.లక్ష్మీనారయణ, ఎంఈవో భూక్య రాజు, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ నేరెళ్ల నర్సింగం గౌడ్‌, కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్‌లో సీఎం కప్‌ టోర్నమెంట్‌లో భాగంగా క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌, ఫుట్‌బాల్‌ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్లను మండలస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికచేశారు. సెక్రటరీ అండ్‌ చైర్మన్‌ హరిందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరుగుల కృష్ణహరి, ఫిజికల్‌ డైరెక్టర్‌ రవికుమార్‌, పంచాయతీ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, విలాసాగర్‌, కోరెం తదితర గ్రామాల్లో సీఎం కప్‌ పోటీలు ప్రారంభించారు. ఎంపీడీవోభీమ జయశీల, ఎంఈఓ శ్రవణ్‌కుమార్‌, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్‌ తదితరులున్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో సీఎం కప్‌-2024 క్రీడాపోటీలు శనివారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌, లక్ష్మణ్‌, దేవయ్య, ఫిజికల్‌ డైరెక్టర్లు సంధ్య, భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : గాలిపెల్లి, పెద్దలింగాపూర్‌, రేపాక తదితర గ్రామాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌, క్రీడలు నిర్వహించారు. క్రీడాకారులు, గ్రామస్తులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముంచెత్తిన వాన

వేములవాడ/ఎల్లారెడ్డిపేట : వేములవాడలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో రాజన్న ఆలయంతోపాటు మెయిన్‌ రోడ్డు, తదితర ప్రాంతాల్లో వరదనీటితో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మండలంలోని సింగారం, కోరుట్లపేట, బండలింగంపల్లి, పదిర, ఎల్లారెడ్డిపేట, రాగట్లపల్లిలో వర్షం కురిసింది. అకాలవర్షంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఘనంగా ఎల్లో డే

వీర్నపల్లి : మండలంలోని జవహర్‌ నాయక్‌ తండా ప్రాథమిక పాఠశాలలో ఎల్లో కలర్‌ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎల్లో కలర్‌ దుస్తులు ధరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.